క్లుప్తంగా

రేపటి నుంచి వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు



కృష్ణా: శ్రీ రామ నవమి సందర్భంగా కున్సిలోని వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు మంగళ వారం నుంచి ప్రారంభమవుతున్నట్లు ఆలయ అర్చకుడు శ్రీకాంతాచారి తెలిపారు. ఈ మేరకు.. ఆదివారం ఉత్సవాలకు సంబంధించిన వాల్ పోస్టర్‌లను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. 16న అలంకారం, పల్లకి సేవ, కళసం ఊరేగింపు, ధ్వజారోహణం నిర్వహించడం, 17న ప్ర భోత్సవం, 18న తెల్లవారు జామున స్వామివారి రథోత్సవం, సాయంత్రం పాల ఉట్టి పగలకొట్టే కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమాలకు నేరడగం పక్షిమాద్రి విరక్త మఠం పీఠాధిపతి శ్రీ పంచమ సిద్దలింగమహాస్వామి, శ్రీ క్షీరలింగేశ్వర స్వాములు హాజరవుతున్నట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు తలెత్తకుండగా అన్ని సౌకర్యాలను కల్పించినట్లు తెలిపారు.

అధ్వానంగా రోడ్డు



మాగనూర్: మండల పరిధిలోని ఉజ్జెల్లి నుంచి బైరంపల్లి వరకు ఉన్న మట్టిరోడ్డు గుంతలు, కంపచెట్లతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. దాదాపుగా మూడు కిలో మీటర్ల రోడ్డు గుంతల మయంగా మారింది. దీంతో నిత్యం రాకపోకలు సాగించే ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. అంతేకాకుండా వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రోడ్డును బాగు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఉచిత వైద్య శిబిరం



నారాయణపేట రూరల్: మండలంలోని కోటకొండలో ఆదివారం సీఎస్ఎస్ హెల్త్‌కేర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరం విజయవంతమైంది. దాదాపు 101మందికి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆ సంస్థ జిల్లా కన్వీనర్ అబ్దుల్ నయీం, క్యాంప్ కో–ఆర్డినేటర్ మహ్మద్ అదీమ్, టెక్నిషియన్లు ప్రభాకర్, రాజు, హలీం, రేష్మబేగం తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శివరామకోటి యజ్ఞం



మరికల్: మండలంలోని అప్పంపల్లిలో గ్రామస్తులు ఆదివారం శివరామకోటి జపయజ్ఞం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయ ఆలయ ఆవరణలో భక్తులు శివరామకోటి హోమ యజ్ఞాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. పూర్వం మరుగున పడ్డ హిందూ దేవతలను పూజించుకోవడం మనధర్మమని ఆలయ నిర్వాహకులు, గ్రామస్తులు తెలిపారు.

గొర్రెల అపహరణకు యత్నం

మరికల్: స్థానిక గురుకుల పాఠశాల వద్ద అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు గొర్రెలను అపహరణ చేసేందుకు పట్టుబడిన ఘటన శనివారం రాత్రి చోటుచేసుకుంది. మండలానికి చెందిన కుర్వ రాజు, నర్సింహులుకు చెందిన గొర్రెలు గురుకుల పాఠశాల సమీపంలో రాత్రి గొర్రెల మందను నిలిపారు. అర్ధరాత్రి సమయంలో ముగ్గురు యువకులు మందలో నుంచి గొర్రెలను బయటకు తీస్తు ఓ సంచిలో వేస్తుండగా అవి శబ్దం చేయడంలో మేల్కొన్న కాపరులు వారిని వెంబడించి పట్టుకునరే ప్రయత్నంలో ఇద్దరు తప్పించుకోగా ఒక్కరిని పట్టుకున్నారు. పట్టుబడ్డ వ్యక్తిని పోలీస్‌స్టేషన్‌కు తరలించ్చి విచారణ చేస్తున్నట్లు ఏఎస్ఐ శంకరయ్య తెలిపారు.

సీఎం సభను విజయవంతం చేద్దాం

మద్దూరు: ఈ నెల 15న జిల్లా కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి సభను విజయవంతం చేద్దామని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, పీఏసీఎస్ చైర్మన్ గూళ్ల నర్సింహ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని ప్రతి ముదిరాజ్‌లు సభకు హాజరై విజయవంతం చేయాలని కోరారు.



హిందుపూర్‌లో..



నారాయణపేటలో చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ, ఎంపీడీ



నారాయణపేట ఆర్టీసీ డిపోలో..

అంబేడ్కర్ అడుగు జాడల్లో నడవాలి



నారాయణపేట డీఈఓ కార్యాలయంలో..

నారాయణపేట రూరల్ : మండలంలోని సింగారం,బండగొండ, కోటకొండ, తిర్మలాపూర్, జాజాపూర్, చిన్నజట్రం, లక్ష్మీపూర్, కొల్లంపల్లి, అప్పిరెడ్డిపల్లి గ్రామాల్లో అంబేద్కర్ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. పంచాయతీ కార్యాలయాల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజ్యాంగ నిర్మాణానికి చేసిన కృషిని కొనియాడారు. ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీలు, హెల్త్ సిబ్బంది, యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

– అదేవిధంగా పట్టణంలోని డీఈఓ కార్యాలయం, ఆర్టీసీ డిపో, ఫైర్‌స్టేషన్, ఆర్టీఓ, ఎంపీడీఓ కార్యాలయాల్లో అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. రిటైర్డ్ ఉద్యోగుల సంఘం, గిరిజన ఉద్యోగుల సంఘం, పీఆర్టీయూ, తపస్ ఉపాధ్యాయ సంఘం నాయకులు, ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ విద్యార్థి సంఘం, సీఐటీయూ, లయన్స్‌క్లబ్, రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు, బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్, టీడీపీ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

మక్తల్: అంబేద్కర్ ఆశయ సాధనకోసం కృషి చేయాలని వివిధ సంఘాల నేతలు అన్నారు. పట్టణంలోని ఆయా గ్రామాల్లో ఆదివా రం అంబేద్కర్ జయంతి సందర్భంగా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ యువజన సంఘం ప్రభుత్వ కార్యాలయాల వద్ద వివిధ సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే మున్సిపాలిటీ కార్యాలయం వద్ద అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ మేరకు.. పలువురు నాయకులు ఆయన సేవలను కొనియాడారు. అలాగే మండలంలోని మాద్వార్‌లో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రాపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొండయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ రాజేష్‌గౌడ్, కౌన్సిలర్ వంకరమ్మ, కావలి శ్రీహరి, నర్సింహులు, గోవర్ధన్, రవికుమార్, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు అంబాదాస్రావు, చిన్నహన్మంతు, నారాయణ, శంకరమ్మ, జిల్లా ఉపాధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, బీజేపీ నాయకులు కర్నిస్వామి, లక్ష్మన్, ఎంపీటీసీ ఇందిర, మల్లికార్జున్, శంకరమ్మ, అంజప్ప, సీతారామరావు, వెంకటేష్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

కృష్ణా: మండలంలోని గుడెబల్లూర్, హిందుపూర్, ముడుమాల్, అలంపల్లి కున్సి, కుసుమర్తి, చేగుంట గ్రామాల్లో అంబేద్క సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. హిందుపూర్ గ్రామ కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ మేరకు.. యువజన సంఘం నాయకులు అనిల్ మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ సంఘం గ్రామ నాయకులు బుషప్ప, సుభా ష్, శ్రీనివాసులు, మహాదేవ్, వెంకన్నగౌడ్, జగదీష్‌గౌడ్, శివరాజ్‌పాటిల్, మో నేష్ తదితరులు పాల్గొన్నారు.

మరికల్: డాక్టర్ బీఆర్. అంబేద్కర్ అడుగు జాడల్లో యువత నడవాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రశాంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంతోపాటు తీలేర్, కన్మనూర్ తదితర గ్రామాల్లో ఘనంగా అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. అలాగే తహసీల్దార్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీఎమ్మార్పీఎస్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ధన్వాడ: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలోని బీసీ కాలనీలో అంబేద్కర్ విగ్రహానికి అఖిల పక్షల పార్టీ నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే గోటూర్‌లో అంబేద్కర్ చౌరస్తాలోని ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. యువజన సంఘం సభ్యులు, పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఊట్కూర్: మండలంలోని వివిధ గ్రామాల్లో అంబేద్కర్ జయంతి సందర్భంగా పలువురు నాయకులు ఆదివారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సింగిల్‌విండో అధ్యక్షుడు బాల్‌రెడ్డి, వివిధ పార్టీల నాయకులు దుర్గం శ్రీనివాస్, లింగం, ఎల్కోటి జనార్దన్ రెడ్డి, కోక్కు శంకర్, గోపాల్‌రెడ్డి, ఎల్కోటి లక్ష్మీకాంత్‌రెడ్డి, ధశరథ్, అశోక్ పాల్గొన్నారు.

దామరగిద్ద: మండలంలోని వివిధ గ్రామాల్లో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివారం దళిత బహుజన సంఘాలు, అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అంతకుముందు బైక్ ర్యాలీలు నిర్వహించారు. ఎస్ఐ వసంత, ఎంపీపీ నర్సప్ప, అంబేద్కర్ జాతర జిల్లా అధ్యక్షుడు, మహేష్, భీమయ్యగౌడ్, కానుకుర్తి ఎంపీటీసీ బస్వరాజ్, బీఆర్ఎస్ నాయకులు వెంకట్‌రెడ్డి, భీంరెడ్డి యువజన సంఘం సభ్యుడు అశోక్, నర్సింహులు, లాలప్ప, అశోక్, భీంషప్ప పాల్గొన్నారు.

మాగనూర్: మండలంలోని ఆయా గ్రామాల్లో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివారం అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, కాంగ్రెస్, సీపీఎం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ కూడలీ వద్దకు చేరుకుని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపీపీ శ్యామలమ్మ, నాయకులు వెంకటయ్య, లక్ష్మణ్, రమేష్, మధుసూదన్, మాహేష్, వేణు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

మద్దూరు: మండలంలోని తహసీల్దార్, ఎంపీడీఓ, ఐకేపీ, తదితర కార్యలయాల్లో మద్దూరు, నిడ్జింత, భూనీడ్, నందిపాడ్, దమ్‌గాన్‌పూర్, మోమినాపూర్, ఖాజీపూర్, తదితర గ్రామాల్లో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయంలో జెడ్పీటీసీ రఘుపతిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నర్సింహ, కాంగ్రెస్ బాబుస్వామి సుభాష్, సంజీవ్‌కుమార్, మల్లిఖార్జున్, బాల్‌రాజ్, ఇతర అధికారులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో ఆయా గ్రామాల్లో గ్రామ పెద్దలు, దళిత సంఘాల నేతలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కోస్గి: మండలంలోని వివిధ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని వివిధ వార్డులతో పాటు వివిధ పార్టీ కార్యకర్తలు, నాయకుల అంబేద్కర్‌కు నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయా పార్టీల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు



ధన్వాడలో..



ఊట్కూర్‌లో ..



మక్తల్‌లో..



దామరగిద్ద మండలం ఆశన్‌పల్లిలో..



మరికల్‌లో..



కోస్గిలో ..



మద్దూర్‌లో..



మాగనూర్‌లో



భూనీడ్‌లో ..



నారాయణపేటలో చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పీఆర్‌టీయూ నాయకులు

దీర్ఘకాలిక వ్యాధుల నివారణ చర్యలు



మాట్లాడుతున్న డాక్టర్ నితిన్‌తేజారెడ్డి

నారాయణపేట రూరల్: స్థానిక శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయంలో ఆదివారం నిర్వహించిన వైద్య విజ్ఞాన సదస్సు విజయవంతమైంది. మహబూబ్‌నగర్‌కు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ నితిన్‌తేజా రెడ్డి, గౌతమిరెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరై ఆర్ఎంపీ, పీఎంపీలకు శిక్షణ ఇచ్చారు. దీర్ఘా కాలిక వ్యాధులకు హోమియో చికిత్స, సీజనల్ వ్యాధులు, వేసవి దృష్ట్యా వచ్చే రోగాలకు సంబంధించి నివారణ విషయాలను తెలియజేశారు. కార్యక్రమంలో నర్సింగ్, జమీర్‌పాషా, ఖాసీం, చింతలయ్య, వెంకట్రాములు, నాగమణి, మంజుల, మనోహర్, సత్యకుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఆలయ వార్షికోత్సవం



స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రం గణేష్‌నగర్‌లోని షిరిడీసాయి ఆలయంలో 16వ వార్షికోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ మేరకు ఆలయ ధర్మకర్త పద్మజా గోపాల్‌యాదవ్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేపడుతున్నారు. ఆదివారం ఉదయం గణపతి పూజ, అంకుర్పారణ, సుప్రభాత సేవ, కాగడ హారతి, విఘ్నేశ్వర పూజ, అఖండ దీపారాధన, మండపారాధన, సాయంత్రం సంధ్యా హారతి, నవగ్రహ హోమాలు నిర్వహించారు. వార్షికోత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం సుప్రభాత సేవ, కాగడహారతి, 21 కలశాలతో స్వామివారికి అభిషేకం, దత్తాత్రేయ మహామంత్ర సాయి మూల అనుష్టాన హోమాలు, కుంభాబిషేకం, పూర్ణాహుతి పూజలు, స్వామివారి పల్లకీసేవ నిర్వహించనున్నారు. బాబావారి వార్షికోత్సవ పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ ధర్మకర్త కోరారు.

వైభవంగా అయ్యప్ప పడిపూజ



నారాయణపేటలో అయ్యప్ప చిత్రపటానికి హారతి ఇస్తున్న భక్తులు



మద్దూర్‌లో పడిపూజలో పడి వెలిగిస్తున్న భక్తులు

నారాయణపేట రూరల్: పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయాల్లో ఆదివారం స్వామివారి జయంతిని ఘనంగా నిర్వహించారు. వల్లపల్లిరోడ్‌లోని శబరిపీఠం, యాద్గీర్‌రోడ్‌లోని ఆలయంలో తెల్లవారుజామున స్వామివారికి అభిషేకం, అర్చన, ప్రత్యేక పూజలు చేశారు. శరణుఘోషతో 18మెట్లపై జ్యోతులు వెలిగించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఆయా కార్యక్రమాల్లో అప్పి, కాకర్లభీమయ్య, నారాయణ, బాబు, కిషోర్, తిప్పన్న, రవికిరణ్, శివరాజ్, శ్రీనివాస్, బీమప్ప, కేశవులు పాల్గొన్నారు.

మద్దూరు: అయ్యప్ప జయంతిని పురస్కరించుకొని మండలంలోని కాచేరువు శివారులోని అయ్యప్ప ఆలయ నిర్మాణ సముదాయంలో ఆలయ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం అయ్యప్ప పడిపూజ వైభవంగా నిర్వహించారు. మండలంలోని మాలధారులు మహేష్, సత్యనారాయణగౌడ్, శ్రీనివాస్ రెడ్డి, సురేందర్‌గౌడ్, శ్రీనివాస్, వెంకట్‌రాములుగౌడ్ ఆధ్వర్యంలో పడిపూజ, అభి షేకం తదితర పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ప్రకాష్, రామకృష్ణ, అంజి, పిలగంట్ల వెంకటప్ప, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కళాభవన్ ఏర్పాటు చేయాలి

ఆత్మకూర్: పట్టణంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కళాభవన్ ఏర్పాటు చేయాలని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి దళిత సంఘాల నాయకులు వినతిపత్రం అందజేశారు. ఆదివారం ఆత్మకూర్‌లో అంబేడ్కర్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యేతో పలు సమస్యలను విన్నవించారు. బస్టాండ్ నుంచి ఎస్సీ కాలనీ వరకు సీసీరోడ్డు వేయాలని, ఇందిరానగర్, ఎస్సీకాలనీలో కమ్యూనిటీ భవనాలను నిర్మించాలని, ఎస్సీ కాలనీలోఉన్న ప్రభుత్వ పాఠశాలను పదో తరగతి వరకు పునరుద్ధచడంతో పాటు తరగతి గదుల నిర్మాణం త్వరతగతిన పూర్తి చేయాలని విన్నవించారు. అన్ని సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీనిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర గీత కార్మిక డిపార్ట్‌మెంట్ చైర్మన్ కేశం నాగరాజుగౌడ్, చైర్‌పర్సన్ గాయత్రి, మాజీఎంపీపీ శ్రీధర్‌గౌడ్, దళితసంఘాల రాష్ట్ర నాయకులు అజ్జపాగ లక్ష్మణ్, గాలిపంపు శ్రీను, కిషోర్, ఈర్లదిన్నె శ్రీను, బాలమణ్యం, పాపారాయుడు, మాసన్న, దండు శ్రీను, జానకీరాం, కురుమూర్తి, బాలకిష్టయ్య పాల్గొన్నారు.

వైభవంగా బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవాలు



బొడ్రాయి ప్రతిష్ఠాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే

దామరగిద్ద: మండలంలోని కందెన్‌పల్లిలో ఆదివారం నిర్వహించిన బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవాల్లో స్థానిక ఎమ్మెల్యే పర్ణికారెడ్డి పాల్గొన్నారు. ప్రతి ఆడపడుచులకు పుట్టింటికి సొంత ఊరుకి ఉన్న అనుబంధానికి ప్రతీక బొడ్రాయి దేవత అని తెలిపారు. పుట్టింటి ఆడపడుచులు బొడ్రాయి ఉత్సవాల్లో పాల్గొనడం సంతోషకరమన్నారు. సోమవారం శిలా స్థపాన ప్రత్యేక పూజలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ నితరెడ్డి, ఎంపీటీసీ అంజిలప్ప, కాంగ్రెస్ నాయకులు బాల్‌రెడి, శ్రీనివాస్, భీంషప్ప, అంజప్ప, రాములు, బస్సప్ప, ఆశప్ప, బాల్‌రాజ్, బుడ్డప్ప, శంకర్‌రెడ్డి, శంకర్, భీము తదితరులు పాల్గొన్నారు.

'వికసిత భారత్ నిర్మాణమే లక్ష్యం'

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: వికసిత భారత్ నిర్మాణమే లక్ష్యంగా బీజేపీ సంకల్పపత్రం తయారుచేశామని ఆ పార్టీ రాష్ట్ర కోశాధికారి బి.శాంతికుమార్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అన్ని వర్గాల నుంచి, అనేక మాధ్యమాల ద్వారా సలహాలు, సూచనలు తీసుకుని మేనిఫెస్టో రూపొందించామన్నారు. కేంద్రంలో పదేళ్ల ఎన్డీయే ప్రభుత్వ విజయాల సమగ్ర అవలోకనాన్ని సంకల్పపత్రం తెలియజేస్తుందన్నారు. మళ్లీ నరేంద్రమోదీని ప్రధాని చేయడానికి, వికసిత భారత్ నిర్మాణంలో తెలంగాణలోని ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



పూర్వవిద్యార్థులతో రిటైర్డ్ ఉపాధ్యాయులు

ఊట్కూర్: స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నతపాఠశాల పదోతరగతి 1990–91విద్యా సంవత్సరం పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ మేరకు.. తమకు చదువు పాఠాలు చెప్పిన గురువులు కొల్లూర్ లింగారెడ్డి, లక్ష్మణ్, మల్లేశంలకు శాలువాతో సన్మానించారు. అనంతరం చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. పూర్వ విద్యార్థులు వై.రమేష్, లక్ష్మీపతి, రఘువీర్, చంద్రప్రకాష్, బుడ్డారెడ్డి, తోటప్ప, మంజుల, వెంకటేశ్వరమ్మ, ఉమామహేశ్వరి పాల్గొన్నారు.